

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 16 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 17, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# కర్ల రాజేష్‌ను కడతేర్చిందెవరు ?









విపరీతంగా కొట్టడం వల్లనే చనిపోయాడు

లాకప్ డెత్ కేసును సాదారన చావుగా చిత్రీకరించారు

స్టేషన్లో ఎన్ని రోజులు కస్టడీలో ఉంచారు ?

దళితులను కొట్టి చంపితే అడిగే దిక్కుండదా..

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లో దళితులను చితకబాదుతున్నారు

కేసులలో కావాలని ఇరికిస్తూ ప్రాణాలు తీస్తున్నారు

కర్ల రాజేష్ చనిపోవడానికి ముందు ఎక్కడున్నాడు

లక్ష రూపాయల కేసు కోసం నిండు ప్రాణాలు బలికొన్నారు

అంత విచక్షణారహితంగా కొట్టాల్సిన అవసరమేమొచ్చింది

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య మనుషులనేనా ఇంత చిత్రహింసలు పెట్టింది

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దళితులపై థర్డ్ డిగ్రీలు ప్రయోగిస్తూ చిత్రహింసలు పెట్టి కొట్టడం అనేది రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లో జరుగుతుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మందలించారు. దళితులపై పోలీసులు కక్ష కట్టి చర్యలు చేపడుతున్నారని దానివల్ల చాలామంది ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.బలవంతంగా లేని కేసులలో ఇరికిస్తూ వాటికి రాజకీయాల రంగుల పులుముతూ విపరీతంగా కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాన్ని రేకెత్తించిన కోదాడకు చెందిన కర్ల రాజేష్ మృతికి సంబంధించిన కేసుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థ ఒక్కసారిగా తిరగబడిందని గుర్తు చేశారు.కర్ల రాజేష్ పై కేసు కట్టిన పోలీసులు ఏరోజు పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లారు ఎన్ని రోజులు పోలీసుల కస్టడిలో ఉంచుకున్నారు ఎన్ని రోజులు చిత్రహింసలు పెట్టి కొట్టారో ఏమాత్రం ఆధారాలను బయటకు పోక్కనివ్వకుండా పోలీసులు కొట్టిన దెబ్బలకు తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయిన కర్ల రాజేష్ మాదిగను చివరకు సాదరణ చావుగా పరిగణించే దుర్మార్గపు స్థితికి కోదాడ పోలీసులు దిగజారడం రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 22 మంది లాక్ అప్ డేత్స్ మృత్యువాత పడగా

- మిగతా 2లో..

## కర్ల మృతి ఘటనపై డీజీపీకి వినతి

పూర్తి ఆధారాలతో మెమోరాండం అందజేసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

2



## పోలీస్ బాస్ మదిలో పోలీస్ ప్రతిష్ట



7

తెలంగాణ పోలీస్ శాఖకు దొరికిన ఆణిముత్యం

రాష్ట్ర పోలీస్ బాస్ శివధర్ రెడ్డి ఐపీఎస్

పేదల పక్షాన నిలిచిన ప్రజాసేవకుడు డీజీపీ

## రాష్ట్ర పోలీస్ చట్టాలకు రక్షణకర్తలు

రాష్ట్ర పోలీస్ శాఖ విలువలు రాజ్యాంగ రక్షణలో దాగివున్నాయి

రాజ్యాంగ విలువలకు భరోసా..

లా అండ్ ఆర్డర్‌కు బలమైన చేయి

సీనియర్ ఐపీఎస్ మహేష్ భగవత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జీవిని సంస్థల చైర్మన్

7



## నేడు మూడో విడత పంచాయితీ సమరం


పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్

మధ్యాహ్నం కౌటింగ్..వెంటనే ఫలితాల ప్రకటన

నేటితో పూర్తి కానున్న పంచాయితీ ఎన్నికల వ్యవహారం

5




## సీపి సజ్జనార్ సేవలు సజీవం

హైదరాబాద్ పరిరక్షణకు గట్టి పునాదులు వేస్తున్న సీపి సజ్జనార్

ప్రజా చైతన్యంతో పాటు అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు.

ప్రధాన కేసుల చేదింపులో ప్రత్యేక గుర్తింపు పొందిన అధికారి

హైదరాబాద్ పోలీస్ శాఖకు కొత్త ఒరవడిని స్థాపిస్తున్నారు

7



## ఎన్ఎస్ఎస్ నేషనల్ అడ్వెంచర్ క్యాంప్‌లో యూసీఈటిడబ్ల్యూ విద్యార్థిని ఘన విజయం

2

## జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో వార్డుల పునర్విభజనపై రచ్చ

ఎంఐఎం-బీజేపీ కార్పోరేటర్ల మధ్య వాగ్వాదం

గెజిట్ పత్రాలు చింపి మేయర్ పోడియం వద్దకు దూకుడు

కౌన్సిల్ వాయిదా.. బయట బీజేపీ ఆందోళన

3





# డీజీపీ, అదనపు డీజీని కలిసిన రాష్ట్ర హోంగార్డ్ సంఘ నాయకులు





**హైద్రాబాద్, 16 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర గౌరవనీయులైన డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ ని, అలాగే అడిషనల్ డీజీ స్వాతి లక్రా ఐపీఎస్ ని రాష్ట్ర హోంగార్డ్ సంఘ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 6న రైజింగ్ డే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు ఉన్నతాధికారులకు సంఘ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్‌ను పెర్మనెంట్ చేయాలనే డిమాండ్‌తో పాటు, హోంగార్డ్స్ ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. హోంగార్డ్స్ సమస్యలపై డీజీపీ, అదనపు డీజీ సానుకూలంగా స్పందించినట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఉపాధ్యక్షులు హరిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, జాయింట్ సెక్రటరీ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# ఆనందోత్సవాల కేరింతలతో హసన్‌పర్తి ఆదిత్య డీజీ హై స్కూల్ విద్యార్థులు



**హసన్‌పర్తి, 16 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి ఆదిత్య డీజీ హై స్కూల్‌కు చెందిన విద్యార్థిని%-%విద్యార్థులు ఆనందోత్సవాల నడుమ ఉల్లాసంగా విహరించారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా విహార యాత్రలో భాగంగా చిన్నారులు జూ పార్కు, ఏకాశీల పార్కు, చిల్డ్రన్స్ పార్కులను సందర్శించి ఆటపాటలతో సందడి చేశారు. జూ పార్కులో వివిధ రకాల జంతువులు, పక్షులను ప్రత్యక్షంగా వీక్షించిన విద్యార్థులు వాటి జీవన విధానం, సంరక్షణపై అవగాహన పొందారు. ఇది పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాయోగిక జ్ఞానం అందించిందని ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం ఏకాశీల పార్కులో ప్రకృతి అందాల మధ్య సేదతీరుతూ ఫోటోలు దిగారు. చిల్డ్రన్స్ పార్కులో ఏర్పాటు చేసిన జాయింట్ వీల్స్, స్లైడ్స్ తదితర ఆటల్లో పాల్గొని చిన్నారులు ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ విద్యా విహార యాత్ర ద్వారా విద్యార్థుల్లో స్నేహభావం, పరస్పర సమన్వయం, మానసిక ఉల్లాసం పెరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యతో పాటు ఇలాంటి విహార కార్యక్రమాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం అభిప్రాయపడింది. ఆదిత్య డీజీ పాఠశాల కరస్పాండెంట్ కట్కూరి రాజిరెడ్డి, ప్రిన్సిపాల్ రజిత రాణి ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు జ్యోతి, లావణ్య, రమ్య, వసుమతి, జ్ఞానేశ్వర్ల ఆధ్వర్యంలో ఈ విహార యాత్రను నిర్వహించారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని%-%విద్యార్థులు ఈ యాత్రలో పాల్గొని ఉదయం నుంచి సాయంత్రం వరకు కేరింతలు కొడుతూ ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నాగరాజు, నరేష్, బషీర్ అహ్మద్, రాజు తదితరులు పాల్గొని సహకరించారు. పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో విహార కార్యక్రమం సజావుగా ముగిసింది.

# నిజామాబాద్ జిల్లాలో కాల్పుల కలకలం

**లారీలో వచ్చిన దుండగుల కాల్పులు**
**మరో లారీ డ్రైవర్ మృతి**

**నిజామాబాద్,డిసెంబర్ 16(జై భీమ్ న్యూస్):**

నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలంలోని దేవీతండా వద్ద కాల్పులు కలకలం రేపాయి. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. మహమ్మద్ సల్మాన్ (48) అనే వ్యక్తి తన లారీని 44వ జాతీయ రహదారి పక్కన పెట్రోల్ బంక్‌లో నిలిపి ఉంచారు. మరో లారీలో వచ్చిన ముగ్గురు దుండగులు.. నిలిపి ఉంచిన లారీలో ఉన్న సల్మాన్‌ను తుపాకీతో కాల్చి పరారయ్యారు. బాధితుడిని చికిత్స నిమిత్తం ఇందల్‌వాయిలోని ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కాల్పులు జరిపిన దుండగులు తాము వచ్చిన లారీలోనే చంద్రాయన్‌పల్లి వరకు వెళ్లి అక్కడ దాబాలో లారీని వదిలేసి అడవిలోకి పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఎస్సై సందీప్, పోలీసు సిబ్బంది ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

# కర్ల రాజేష్‌ను కడతేర్చిందెవరు ?

మొదటి పేజీ తరువాయి

అందులో 17 మంది దళితులు ఉండడం ఎంతటి ఘోరమో ప్రజాస్వామ్యం ఎటు పోతుందో పోలీసు వ్యవస్థ ఎవరి కొరకు పనిచేస్తున్నారో అర్థమైపోతుందన్నారు.చనిపోవడానికి ముందు ఐదు రోజులపాటు కర్ల రాజేష్ తోపాటు ఇతర ముద్దాయిలు ఎక్కడ ఉన్నారో వాళ్లపై ఎఫ్ఐఆర్ చేయబడిన విధానానికి విరుద్ధంగా ఎంత కాలం స్టేషన్లో ఉంచుకొని థర్డ్ డిగ్రీలు ఉపయోగిస్తూ చిత్రహింసలు పెట్టి కొట్టారో ఆధారాలన్నీ బయటికి రావాల్సిన అవసరం ఉందన్నారు.కోదాడ పోలీసులకు చిత్తశుద్ధి ఉంటే కర్ల రాజేష్ మృతి పట్ల శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.దళితులను కొట్టిన దళితులపై కేసులు కట్టిన థర్డ్ డిగ్రీలు ప్రయోగించి చంపిన చట్టసభల్లో గాని బయట గాని ప్రశ్నించే వాళ్ళు అడిగేవాళ్లు లేరనుకోవడం బరితెగించిన మూర?త్వం అన్నారు.రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కర్ల రాజేష్ మృతిని సుమోటోగా స్వీకరించి విచారించాలని కోరారు.నేషనల్ ఎస్సీ కమిషన్ త్వరలో కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసు అధికారులను కఠినంగా శిక్షించబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖాకి చొక్కా ఒంటిపై ఉండగానే ఇష్టానుసారంగా ప్రవర్తిస్తామనుకునే కొంతమంది పోలీస్ అధికారులకు కోదాడ పోలీసులు చేసిన దుర్మార్గపు పనికి ఎలాంటి చర్యలు అనుభవించాల్సి వస్తుందో ప్రతి ఒక్కరు గమనించే విధంగా జాతీయ ఎస్సీ కమిషన్ చర్యలు చేపట్టబోతుందని బలంగా విశ్వసించారు.ఇప్పటివరకు అగ్రవర్ణాలలో ఎన్నో నేరాలు చేసిన వ్యక్తులు ఉన్నప్పటికిని కనీసం ఒక్కరినైనా స్టేషన్లోనికి పిలిచి మందలించిన దాఖలాలు ఎక్కడా లేవన్నారు.పైగా పోలీసులే అలాంటి నేరగాళ్లకు సలాములు కొట్టే రోజుల్లో పోలీసు వ్యవస్థ నడుస్తున్నందుకు ఎంతో బాదేస్తుందన్నారు.రాష్ట్ర పోలీస్ బాస్ శివధర్ రెడ్డి ఐపీఎస్ ఎంతో ప్రతిష్టాత్మక కలిగిన ఉన్నతమైన భావాలను పాటించే వ్యక్తిత్వంతో పోలీసు వ్యవస్థను నడిపిస్తున్నారని తను బాధ్యతలు చేపట్టాక పోలీసు వ్యవస్థలో ఎన్నో రకాల మార్పులు సంభవిస్తున్నాయని విశ్వాసాన్ని వెల్లడించారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో దళితులను అంతర్జాతీయ తీవ్రవాదుల కన్నా హీనంగా అవమాన పరుస్తూ పరిగణించే విధానాలు చెలరేగిపోతున్నాయన్నారు.కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారణం పోలీసులు తీవ్రంగా కొట్టి చంపడమేనని బలంగా వెల్లడవుతుందన్నారు.స్థానిక సీఐ, డీఎస్పీ ఎమ్మెల్యే ముగ్గురు ఒకే సామాజిక వర్గానికి చెందిన వాళ్లు కావడంతో ఇటు రాజకీయ పలుకుబడి అటు పోలీస్ పలుకుబడిని ఉపయోగించి మిస్టరీ డెత్ కేసును సాదరణ డెత్ కేసుగా చిత్రీకరించారని తీవ్రంగా విమర్శించారు.సుమారు ఐదు రోజులపాటు స్టేషన్లో కేసు విచారణను కొనసాగించే హక్కు పోలీసులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు.న్యాయస్థానాలకు అనుగుణంగా పోలీస్ చట్టాలు పనిచేయాలి గాని కర్ల రాజేష్ తోపాటు ఇతరులపై కేసు నమోదు చేసిన పోలీసులు ముద్దాయిలుగా ఉన్న వ్యక్తులను కోర్టులో హాజరు పరచాలి గాని స్టేషన్లో పెట్టుకుని విపరీతంగా ఎందుకు కొట్టారని నిలదీశారు.నిందితుల ఐదు రోజుల ఫోన్ లొకేషన్లను పోలీస్ స్టేషన్లో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ లను పోలీసు అధికారుల సిడిఆర్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ కేసును విచారించాలని డిమాండ్ చేశారు.గతంలో కూడా మహిళా అని చూడకుండా మరియమ్మ అనే దళితురాలని థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలు పెట్టగా తను స్టేషన్లోనే మరణించిందని అలా ప్రస్తావించాల్సి వస్తే ప్రస్తుతం కర్ల రాజేష్ పోలీసులు కొట్టే దెబ్బలు తట్టుకోలేక మృతి చెందాడని అధికార బలం ఉపయోగించి హత్య కేసును తార్మారు చేశారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా దళితులని ఎందుకు చిత్రహింసలు పెడుతున్నారో అర్థం కావడం లేదన్నారు.పోలీసులంటే ప్రజలకు ఎంతో గౌరవం ఉండేదని ప్రస్తుతం పోలీసులు ఎక్కువగా అక్రమాస్తుల సంపాదన మోజులో పడి రాజకీయ నాయకుల కొమ్ముకాస్తూ సాధారణ ప్రజల ఉసురు పోసుకుంటున్నారని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లో భూ సెటిల్మెంట్లు దండాలు పంచాయతీలో వ్యాపార లావాదేవీలకు సంబంధించిన సెటిల్మెంట్లు సాదారన ప్రజలను చిత్రహింసలు పెట్టడం అక్రమ కేసులు బనాయించడం రాజకీయ నాయకుల వత్తాసు పలకడం కేవలం కాంగ్రెస్ పార్టీ మినహాయిస్తే మిగతా పార్టీల వాళ్ళ అందరిపై బలవంతపు కేసులు కట్టడం సాధారణమైపోయిందన్నారు.కొంతమంది పోలీస్ అధికారులు అధికారం అనే బాధ్యతను ప్రజాసేవ కోసం మాత్రమే ఉపయోగిస్తూ చట్టాలను రక్షించడం కోసం ప్రజలను రక్షించడం కోసం ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం తీవ్రంగా కృషి చేస్తూ వాళ్లకు ఉండబడిన పరిధిలో వాళ్ళ శక్తియుక్తుల్ని ఉపయోగించి ప్రజాసేవకు పాటుపడుతుంటే మరి కొంతమంది పోలీసు అధికారులు రాజకీయ రొంపును రాసుకొని రాజకీయ నాయకుల చెప్పుచేతల్లో పోలీస్ స్టేషన్లను పెడుతూ పోలీస్ శాఖకు ఉండబడిన పరువును రాజకీయ నాయకులకు తాకట్టు పెడుతున్నారని తీవ్రంగా మందలించారు.కర్ల రాజేష్ మృతి పట్ల పూర్తి ఆధారాలతో కూడిన సమాచారం లభించడం వల్లనే ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రంగంలోనికి దిగాడని అభినందించారు.దళితుల జోలికి రావాలన్నా దళితులను ముట్టుకోవాలన్న దళితులపై అక్రమ కేసులు కట్టాలన్న ప్రస్తుతం కోదాడ పోలీసులపై జరగబోయే చర్యలు కఠినాతి కఠినంగా ఉండాలని పేర్కొన్నారు.అట్టి చర్యలను చూసి దళితులపై కక్షలు కట్టే అధికారులకు కనువిప్పు కలగాలన్నారు.మనుషులను కొట్టి చంపడం అనేది ఎక్కడ చట్టంలో ఉందో కొంతమంది పోలీసు అధికారులు గుర్తిస్తే బాగుంటుందన్నారు.పోలీస్ అధికారం అడ్డం పెట్టుకొని చిత్రహింసలు పెట్టి కొట్టి చంపుతామంటే ఇకపై ఊరుకునేది లేదన్నారు.రాష్ట్రమేర్పడ్డాక 22 మందిని లాకప్ డెత్ రూపంలో పొట్టన పెట్టుకున్న అధికారులపై ఇప్పటివరకు ఎంతమందిపై చర్యలు తీసుకోబడినయో పరిశీలించగలిగినట్లయితే చాలా తక్కువ శాతమేనని చెప్పాలన్నారు.ప్రజలను వేధిస్తూ చచ్చే విధంగా కొడుతూ డబ్బులు సంపాదించుకోవాలనే దురాశ దుర్బుద్ధి దుర్మార్గమైన బ్రతుకు బ్రతికిన ఒకటే బ్రతకకపోయినా ఒకటేనని గుర్తు చేశారు.ఏ ఉద్యోగి ఐనా ఏ ప్రభుత్వాధికారైనా ఏ పోలీస్ ఐనా ఏ పోలీస్ అధికారైన ఉన్నవి లేనట్లుగా లేనివి ఉన్నట్లుగా చిత్రీకరించి అప్పటివరకు పబ్బం గడుపుకుంటాం అనుకుంటే కాలం తిరగబడిన రోజు దిక్కు లేకుండా పోతారన్నారు.తదుపరి వాళ్ళ వాళ్ళ కుటుంబాల్లో కూడా మనుషులు ఉంటారు అన్న సంగతిని మర్చిపోవద్దన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎంతమంది పోలీస్ అధికారులు తప్పులకు పాల్పడడం లేదో సమాజం ముందు దోషులుగా నిలబడడం లేదో గుర్తెరగాలన్నారు.కేసులను తారుమారు చేయడం లేని కేసులను బనాయించడం అవినీతికి పాల్పడి ఉద్యోగంలో నుండి సస్పెండ్ అవుతుండడం అక్రమాల సొమ్ము సంపాదిస్తూ అవినీతి సొమ్ములు సంపాదిస్తూ ఏసీబీ అధికారులకు చిక్కడం వ్యభిచార కేసుల్లో ఇరుక్కోవడం మానసిక ఒత్తిళ్లకు తట్టుకోలేక బలవన్మరణాలకు పాల్పడుతుండడం చాలాచోట్ల జరుగుతున్నాయన్నారు. నిజాయితీగా బ్రతకాలంటే కావలసినంత గుండె ధైర్యం కావలసినంత ఆత్మ గౌరవం కావలసినంత ఆత్మాభిమానం కావలసినంత తల్లిదండ్రుల పోషణ వీటన్నిటితో పాటు ఉద్యోగంలో చేరే ముందు భగవంతుని మీద ఉద్యోగ ధర్మం మీద బాధ్యతగా ప్రమాణం చేసిన వాంగ్మూల సందర్భాలను మదిలో పెట్టుకొని గుర్తుంచుకుంటూ జీవితకాలం ఉద్యోగం చేసే వరకు క్రమశిక్షణతో ఉండాలని అలాంటప్పుడే ప్రజలకు పోలీసు వ్యవస్థపై విపరీతమైన గౌరవం పెరుగుతుందన్నారు.కర్ల రాజేష్ మరణం సమిసిపోయిందని భావిస్తున్న పోలీసులకు సునామిలాంటి వార్త వినాల్సి వస్తుందనే సంగతిని మర్చిపోకూడదన్నారు.న్యాయస్థానాలు కమిషన్లు ప్రభుత్వాలు కుల సంఘాలు దళిత సంఘాలు ప్రజాస్వామ్యవాదులు మమ్మల్ని ఏం చేయలేవని అహంకారపు బలుపును తగ్గించుకో లేకపోతే కాలం తిప్పి కొట్టిన రోజున రెప్పపాటులో కనుమరుగైపోతారు జాగ్రత్త అంటూ హితవు పలికారు.రాష్ట్రపోలీస్ బాస్ శిక్షణలో ఉంటూ ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడడం చూస్తుంటే మీలాంటి అసమర్థత కలిగిన పోలీసులు ఉద్యోగంలో ఉండి కూడా ప్రజలకు ఏమాత్రం ఉపయోగముండదని ఈరోజు రాజేష్ ను చంపిన మీరు పదవి విరమణ పొందే వరకు ఇంకెంతమందిని పొట్టన పెట్టుకోవాల్సి వస్తుందో ఆలోచిస్తేనే మనసులో వేదన కలుగుతుందన్నారు.కర్ల రాజేష్ హత్యపై పోలీస్ అధికారులకు శిక్ష పడే వరకు ప్రతి ఒక్కరు రాజేష్ కుటుంబానికి అండదండగా ఉండాలని అవసరమైతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి కేసు పై రాజేష్ మృతి పై ప్రత్యేక కమిషన్ వేసి విచారించి అధికారులను శిక్షించాలని కోరారు.







# ఆరోగ్య వ్యవస్థలో మార్పులకు యత్నం

**నిపుణుల ఆలోచనలకు అనుగుణంగా మార్పులు**
**మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి**

**అమరావతి,డిసెంబర్16(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థలో మార్పు తీసుకురావడం జరుగుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 10 వ్యాధులను మ్యాపింగ్ చేసి ఎక్స్‌పర్ట్స్ ఆలోచనలకు అనుగుణంగా ట్రీట్‌మెంట్ చేయటం జరుగుతుందని వెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ ఎక్స్‌పర్ట్స్‌తో ఉండే శాస్త్రవేత్తలు ఈ గ్రూప్‌లో ఉన్నారని తెలిపారు. దేశ విదేశాలలో ఉన్న ఈ సైంటిస్ట్‌లు వర్చువల్ విధానంలో మొదటి సమావేశానికి హాజరయ్యారన్నారు. వ్యక్తిగత చికిత్స అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ఈ ఎక్స్‌పర్ట్స్ గ్రూప్ పనిచేస్తుందని అన్నారు. ఆరోగ్య వ్యవస్థని పటిష్టత చేసే యోచనలో ముందుకి వెళ్తున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఫీల్డ్ విజిట్ చేయటం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇక.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణపై మంత్రి స్పందించారు. కోటి సంతకాల రాద్ధాంతం మొదలైందని.. ఇది కోడి గీతల కార్యక్రమం అంటూ ఎద్దేవా చేశారు. సుపరిపాలన యాత్రలో ఎవరు కూడా కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొనలేదని తెలియజేశారు. లక్షల మందిలో కనీసం ఒక్కరు కూడా సంతకం చేసిన దాఖలు లేవన్నారు. గ్రామ, పట్టణ, కళాశాలలో కానీ పేదలలో ఎలాంటి చర్చ లేదన్నారు. కార్యకర్తలకు సంతకాలు పెట్టి చేతులు వాసిపోతున్నాయని ఆ పార్టీ కార్యకర్తలే చెబుతున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఃగా.. ఈరోజు సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడారు. ఈ సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఐడీపీఎల్ భూములపై ప్రభుత్వం విచారణ

హైదరాబాద్,డిసెంబర్ 16(జై భీమ్ న్యూస్):హైదరాబాద్ నగరంలోని ఐడీపీఎల్ భూములపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. కూకట్‌పల్లిలోని సర్వే నంబర్ 376లో రూ.4 వేల కోట్ల విలువైన భూములపై విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. భూ కబ్జాలపై ఇటీవల ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. కవిత భర్త అనిల్‌పై మాధవరం కృష్ణారావు భూకబ్జా ఆరోపణలు చేశారు. ఈ వివాదం సంచలనంగా మారిన నేపథ్యంలోనే ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది.

# వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు

**హన్మకొండ, 16 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 19, 20 తేదీలలో రెండు రోజుల పాటు ఆన్‌లైన్ వేదికగా "మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ ఫర్ ఏ సస్టైనబుల్ ఫ్యూచర్ -- 2025" అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పోశయ్య తెలిపారు. 2025 రసాయన శాస్త్ర నోబెల్ బహుమతి విజేతల గౌర వార్థంగా నిర్వహించనున్న ఈ సదస్సుకు సంబం ధించిన పోస్టర్‌ను కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామ చంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి విషయ నిపుణులు పాల్గొని పరిశోధనాత్మక ఉపన్యాసాలు ఇవ్వనున్నారు. భారత కాలమాన ప్రకారం ప్రతిరోజూ సాయంత్రం 5.30 గంటల నుంచి 8.30 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా కార్యక్రమాలు జరుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా డాక్టర్ శ్రీనివాస్ నేరెళ్ళ వ్యవహరిస్తుండగా, డాక్టర్ ఎ. మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఎం. రెడ్డప్ప కార్యక్రమ నిర్వహణలో పాల్గొంటున్నారు. ఆసక్తి గల అధ్యాపకులు కళాశాల కార్యాలయంలో గానీ, లేదా కన్వీనర్‌ను సంప్రదించి గానీ తమ పేర్లను నమోదు చేసుకొని పరిశోధనా పత్రాలను సమర్పించవచ్చని డాక్టర్ పోశయ్య పేర్కొన్నారు.



## నిర్దేశించిన గడువులోపు అన్ని పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ఎస్.ఎస్. తాడ్వాయి మండలం, ములుగు జిల్లా, 16 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ దేవాలయ ప్రాంగణ పునరుద్ధరణ, అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోపే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ దేవాలయ ప్రాంగణంలో చేపడుతున్న పునరుద్ధరణ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలు, రాతి స్తంభాల స్థాపన, రహదారుల అభివృద్ధి, ఫ్లోరింగ్ సుందరీకరణ పనులు, జంపన్న వాగు పరిసర ప్రాంతాల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులు, గుత్తేదారులతో సమావేశమై డిసెంబర్ 24వ తేదీ లోపు దేవాలయ ప్రాంగణానికి సంబంధించిన అన్ని పనులు పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తు మొక్కులు చెల్లించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మహా జాతరకు విచ్చేసే కోట్లాది మంది భక్తులకు దేవాలయ ప్రాంగణం ఒక అద్భుతే కళాఖండంగా దర్శనమివ్వాలి, ప్రతి భక్తుడికి మధురానుభూతి కలిగించే విధంగా ఆలయ ప్రాంగణం రూపుదిద్దుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్రలో ప్రజా ఉద్యమాలపై కేయూలో మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమం




**హన్మకొండ, 16 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబిలీ వేడుకలలో భాగంగా, తెలుగు విభాగం మరియు విద్యార్థి వ్యవహారాల విభాగం (డీన్) సంయుక్త ఆధ్వర్యంలో "తెలంగాణ చరిత్రలో ప్రజా ఉద్యమాలు (1969--2025)" అనే అంశంపై మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ ప్రజా ఉద్యమాల చరిత్ర, వాటి సామాజిక, రాజకీయ, సాంస్కృతిక ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం, ప్రజా చైతన్యాన్ని మరింతగా బలపరచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 1969 జనవరి 8న తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా కేయూ స్వరో?త్సవ వేడుకలకు ప్రత్యేకతను చేకూరుస్తుందన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు, ఉపన్యాస (వక్తృత్వ) పోటీలు నిర్వహించనున్నారు. జనవరి 6, 2026న ఉదయం 10.00 గంటలకు వ్యాసరచన పోటీలు, జనవరి 7, 2026న ఉదయం 10.00 గంటలకు ఉపన్యాస పోటీలు నిర్వహించగా, జనవరి 8, 2026న బహుమతుల ప్రదానం మరియు ముగింపు కార్యక్రమం జరుగనున్నాయి. ఈ పోటీల్లో కాకతీయ విశ్వవిద్యాలయానికి అనుబంధమైన అన్ని కళాశాలల విద్యార్థులు, అలాగే పీజీ విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. పాల్గొనదలచిన విద్యార్థులు తమ పేర్లను జనవరి 3, 2026లోపు నమోదు చేసుకోవాలని, ఇందుకు కేయూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రో. ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా ఉద్యమాల స్ఫూర్తిని విద్యార్థులు కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రో. రామచంద్రం, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రో. మామిడాల ఇస్తారి, తెలుగు విభాగాధిపతి డా. మామిడి లింగయ్య, డా. చిర్ర రాజు, పాలక మండలి సభ్యులు డా. కర్రె సదాశివుడు, డా. స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు. కేయూ స్వరో?త్సవ వేడుకలలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం తెలంగాణ ప్రజా ఉద్యమాల చరిత్రను విద్యార్థులకు చేరువ చేసే ఒక చారిత్రక వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను సందర్శించిన సీపీ

**వరంగల్, డిసెంబర్ 16 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



మూడవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం దామెర, ఆత్మకూర్, శాయంపేట మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులకు సంబంధించి చేపట్టిన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. బ్యాలెట్ పత్రాల తరలింపు సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలతో పాటు, రేపు జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించేందుకు ముందస్తుగా పాటించాల్సిన జాగ్రత్తలపై పోలీస్ మరియు ఎన్నికల సిబ్బందికి సీపీ కీలక సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో పోలీస్ కమిషనర్ వెంట అదనపు డీసీపీ బాల స్వామి, ఏఎస్పీ శుభం, ఏసీపీలైన సతీష్ బాబు, సత్యనారాయణతో పాటు స్థానిక ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



## డయాబెటిక్ రోగులకు గొప్ప శుభవార్త


### భారత్‌లోకి వచ్చేసిన బరువు తగ్గించే ఒజెంపిక్ ఇంజెక్షన్
### నెల రోజుల డోసు ప్రారంభ ధర ఎంతంటే..!


**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

ప్రపంచవ్యాప్తంగా పాప్యులర్ అయిన ఒజెంపిక్ ఇంజెక్షన్ భారత్‌లో విడుదల.టైప్ 2 డయాబెటిస్ నియంత్రణకు అధికారికంగా అనుమతి బరువు తగ్గడానికి కూడా ఈ ఔషధాన్ని విస్తృతంగా వినియోగిస్తున్న వైనం నెల రోజుల డోసు ప్రారంభ ధర రూ. 8,800గా నిర?యం గుండె, కిడ్నీ సమస్యల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందన్న సంస్థ ప్రపంచవ్యాప్తంగా బరువు తగ్గించే ఔషధంగా సంచలనం సృష్టించిన 'ఒజెంపిక్' (ఓజీంపిక్) ఇంజెక్షన్ ఇప్పుడు భారత్‌లోనూ అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ ఫార్మా సంస్థ నోవో నార్డిస్క్ ఈరోజు ఈ ఔషధాన్ని దేశీయ మార్కెట్‌లో విడుదల చేసింది. టైప్ 2 మధుమేహం నియంత్రణ కోసం అధికారికంగా అనుమతి పొందిన ఈ డ్రగ్‌కు, బరువు తగ్గించే గుణం ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్ నెలకొంది. దీని నెల రోజుల డోసు ప్రారంభ ధర రూ. 8,800గా ఉంది.ఒజెంపిక్ (సెమాగ్లుటైడ్) అనేది వారానికి ఒకసారి తీసుకునే ఇంజెక్షన్. ఇది 0.251ఎంజి, 0.51ఎంజి, 11ఎంజి డోసుల్లో లభిస్తుంది. నొప్పి లేకుండా సులభంగా ఇంజెక్ట్ చేసుకునేందుకు వీలుగా 'నోవోఫైన్ నీడిల్స్' అనే ప్రీ-ఫిల్డ్ పెన్ రూపంలో దీన్ని అందిస్తున్నారు. ప్రారంభ డోస్ అయిన 0.25%ఎస్త్ర% పెన్ ధర రూ. 8,800 కాగా, 0.51ఎంజి ధర రూ. 10,170, 1ఎంజి ధర రూ. 11,175గా కంపెనీ నిర?యించింది. ప్రతి పెన్‌లో నాలుగు వారాలకు సరిపడా డోసులు ఉంటాయి. ఈ సందర్భంగా నోవో నార్డిస్క్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విక్రాంత్ శ్రోత్రియా మాట్లాడుతూ... "ఒజెంపిక్‌ను భారత్‌కు తీసుకురావడం ఒక ముఖ్యమైన మైలురాయి. ప్రపంచవ్యాప్తంగా నిరూపితమైన క్లినికల్ ఫలితాలతో వస్తున్న ఈ ఔషధం భారతీయ వైద్యులకు ఒక సమర్థవంతమైన చికిత్సా మార్గాన్ని అందిస్తుంది. సులభంగా వాడే పెన్ ద్వారా మెరుగైన గ్లూకోజ్ నియంత్రణ, బరువు నియంత్రణ, గుండె, కిడ్నీలకు దీర్ఘకాలిక రక్షణ అందించడమే మా లక్ష్యం" అని వివరించారు.

## ఎన్ఎస్ఎస్ నేషనల్ అడ్వెంచర్ క్యాంప్‌లో యూసీఈటిడబ్ల్యూ విద్యార్థిని ఘన విజయం

**హన్మకొండ, డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**





కాకతీయ యూనివర్సిటీ, హనుమకొండకు చెందిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ విమెన్ (యూసిఈటిడబ్ల్యూ) లో బి.టెక్ ఫైనల్ ఇయర్ సిఎస్ఎం చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కుమారి కృతిక ప్రియా చందన్ వేంగల జాతీయ స్థాయిలో మరో విశిష్ట విజయాన్ని సాధించారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం ధర్మశాల సమీపంలోని మెక్లియాడ్‌గంజ్‌లో ఉన్న అటల్ బిహారీ వాజపేయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటనీరిం, అలైడ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో 18-11-2025 నుండి 27-11-2025 వరకు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ నేషనల్ అడ్వెంచర్ క్యాంప్ %--% 2025 ను ఆమె విజయవంతంగా పూర్తిచేశారు. ఈ పది రోజుల శిక్షణా శిబిరంలో కృతిక ప్రియా చందన్ సహజ మరియు కృత్రిమ రాక్ క్లైంబింగ్, రాపెల్లింగ్, రివర్ క్రాసింగ్, డబుల్ జుమారింగ్, 2875 మీటర్ల ఎత్తులోని ట్రియుండ్ పర్వత ట్రెక్కింగ్, భగ్సునాగ్ జలపాతం ట్రెక్కింగ్, నాట్-మేకింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ తరగతులు, పర్యావరణ పరిరక్షణతో పాటు సురక్షిత ట్రెక్కింగ్ నియమాలపై నిర్వహించిన శిక్షణల్లో అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. గోవా, కాశ్మీర్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మొత్తం 70 మంది పాల్గొన్న ఈ జాతీయ శిబిరంలో కృతిక ప్రియా చందన్ తన శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు సాంస్కృతిక ప్రాతినిధ్యం ద్వారా ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఆర్ఎంసీ ధర్మశాల అధిపతి ఆమెకు అడ్వెంచర్ క్యాంప్ బ్యాడ్జ్‌ను ప్రదానం చేశారు. కృతిక ప్రియా చందన్ సాధించిన ఈ విజయం ఎన్ఎస్ఎస్ యువసేవకులకు ఆదర్శప్రాయమని, "నాట్ మీ, బట్ యూ " అనే ఎన్ఎస్ఎస్ సేవా భావాన్ని ఆమె తన ప్రవర్తనతో ప్రతిబింబించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. కే. బిక్షాలు, అకాడమిక్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపకులు డా. అర్చన, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారులు వెంకటేష్ తూర్పాటి, రచన, కళాశాల సూపరింటెండెంట్ వీరు నాయక్ తదితరులు ప్రశంసించారు. ఆమె భవిష్యత్ కార్యాచరణలు మరింత విజయవంతమవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో వార్డుల పునర్విభజనపై రచ్చ

### ఎంఐఎం-బీజేపీ కార్పోరేటర్ల మధ్య వాగ్వాదం
### గెజిట్ పత్రాలు చింపి మేయర్ పోడియం వద్దకు దూకుడు
### కౌన్సిల్ వాయిదా.. బయట బీజేపీ ఆందోళన

**హైదరాబాద్,డిసెంబర్ 16(జై భీమ్ న్యూస్):**

జిహెచ్ఎంసి ప్రత్యేక కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. ఈ సమావేశంలో ప్రధానంగా వార్డుల పునర్విభజన అంశంపై చర్చ కొనసాగింది. జీహెచ్ఎంసీ పరిధిలో ఇటీవల విలీనం చేసిన 27 మునిసిపాలిటీలతో పాటు, ప్రస్తుతం ఉన్న 150 వార్డులను 300 వరకు పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన డీలిమిటేషన్‌పై బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం కార్పోరేటర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. చర్చల సమయంలో సభలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. దారుస్సలంలో వార్డుల విభజన జరిగిందంటూ బీజేపీ కార్పోరేటర్లు చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం కార్పోరేటర్లు అభ్యంతరం తెలిపారు. దీంతో ఎంఐఎం, బీజేపీ కార్పోరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో బీజేపీ కార్పోరేటర్లు గెజిటెడ్ పత్రాలను చింపి సభలో విసిరివేసి, మేయర్ పోడియం వైపు దూసుకెళ్లారు. దీనిపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గందరగోళం మధ్య పునర్విభజనపై కార్పోరేటర్ల నుంచి వచ్చిన అభిప్రాయాలు, అభ్యంతరాలను ప్రభుత్వానికి నివేదిస్తామని మేయర్ ప్రకటించారు. అనంతరం ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. సభ వాయిదా అనంతరం బీజేపీ కార్పోరేటర్లు జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. రేవంత్ సర్కార్ ఎంఐఎంకు అనుకూలంగా వార్డుల విభజన చేపట్టిందని, జీహెచ్ఎంసీ విడుదల చేసిన మ్యాప్ తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడ భారీగా పోలీసు బలగాలను మోహరించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భాజపా కార్పొరేటర్లు నిరసన చేపట్టారు. డివిజన్ చోరీ జరిగిందంటూ ఆందోళన నిర్వహించారు. జీహెచ్ఎంసీ విడుదల చేసిన మ్యాప్ తప్పులతడకగా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ల పునర్విభజన గెజిట్ పత్రాలను చించేశారు. అంతకుముందు ఈ అంశంపై ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు కార్పొరేటర్లు మాట్లాడారు. డీలిమిటేషన్‌పై తమ అభ్యంతరాలను సభ దృష్టికి తీసుకెళ్లారు.

## గాంధీ అన్నా..పేదలన్నా మోడీకి న చ్చదు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 16(జై భీమ్ న్యూస్):**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టడాన్ని విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అవమానించమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేసిన మోదీ ప్రభుత్వం..ఇప్పుడు గ్రామీణ ప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ర్యాలీగా పార్లమెంటు వరకు వెళ్లి తమ నిరసనను తెలియజేస్తాయన్నారు. మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులపై ప్రధాని మోదీకి ముందు నుంచి తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే గాంధీ ఆలోచనకు ఎంజీ నరేగా ఓ సజీవ స్వరూపం. ఎన్నో ఏళ్లుగా ఇది లక్షలాది మంది గ్రామీణ ప్రజలకు జీవనాడిగా ఉంది. కొవిడ్ సమయంలో కూడా ఈ పథకం పేదలకు ఆర్థిక భద్రతను ఇచ్చింది. కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎంజీ నరేగా ప్రధాని మోదీని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉంది. కాబట్టి దీనిని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే దీనిని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం కొత్త బిల్లును తీసుకురావాలని యోచిస్తున్న సమయంలో, కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది మహాత్మాగాంధీ ఆదర్శాలకు అవమానమని అన్నారు. గ్రామీణ కుటుంబాలకు ప్రతీ ఏడాది 100 రోజుల వేతన ఉపాధికి చట్టపరమైన హామీని అందించే పథకాన్ని రద్దు చేయాలని మోడీ సర్కార్ యోచిస్తోందని మండిపడ్డారు. కేంద్రం కొత్తగా రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ బిల్లు, 2025ను తీసుకురావడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

# డిసెంబర్ 18 నుంచి 31 వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ - డీఎంహెచ్ఓ డా. అప్పయ్య






**హన్మకొండ, డిసెంబర్ 16 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో లెప్రసీ (కుష్టు) వ్యాధి కేసులను గుర్తించడంతో పాటు వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల డిసెంబర్ 18 నుంచి 31వ తేదీ వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మంగళవారం జిల్లాలోని వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బందితో జూమ్ సమావేశం నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖకు చెందిన ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ ఉదయం 10 గంటలలోపు ప్రతి ఇంటింటికి వెళ్లి లెప్రసీ వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి సర్వేకు వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు లేదా చర్మ రంగుతో పోలిస్తే తక్కువ రంగులో ఉన్న మచ్చలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సిబ్బందికి తెలియజేయాలన్నారు. సంబంధిత సూపర్వైజర్లు ఈ సర్వే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అవసరమైన సామాగ్రి, కరపత్రాలను సిబ్బందికి అందజేశామని డీఎంహెచ్ఓ తెలిపారు. అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్మోహన్ రావు మాట్లాడుతూ, ఎవరికైనా చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు లేదా సాధారణ చర్మ రంగు కంటే తక్కువ రంగులో మచ్చలు ఉంటే వెంటనే ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సిబ్బంది తమ కుటుంబ సభ్యులందరికీ పరీక్షలు చేయించాలని, ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. కుష్టు వ్యాధిని ఇతర సాధారణ వ్యాధుల్లాగే పరిగణించి భయపడకుండా చికిత్స పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పీహెచ్‌సీల వారీగా హెల్త్ మేనేజ్‌మెంట్ ఇనార్మేషన్ సిస్టమ్ (హెచ్ఎంఐఎస్), టీబీ, ఎన్‌సీడీ, మాతా శిశు సంక్షేమ కార్యక్రమాల అమలును సమీక్షించారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలను తప్పనిసరిగా హెచ్ఎంఐఎస్ రిపోర్టులో నమోదు చేయాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మహేందర్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రుబీనా, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్. శ్రీనివాస్, డిపిఎంఓలు సతీష్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## హసన్‌పర్తి ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు





**హసన్‌పర్తి, డిసెంబర్ 16 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి శ్రీ ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపును దేవాదాయ కమిటీ, ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. దేవస్థానం నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం మూడు నెలలకు ఒకసారి హుండీ లెక్కింపు జరుగుతుందని ఆలయ ఈఓ తెలిపారు. ఈ మేరకు గత మూడు నెలల కాలానికి సంబంధించిన హుండీ లెక్కింపులో మొత్తం రూ. 1,32,740 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగట్టుగుట్ట దేవస్థాన చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, మాజీ చైర్మన్ జన్ను రవీందర్, డైరెక్టర్ బిగుల్ల సురేష్, ఆలయ ఈఓ, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల పరిశీలించిన : ఎన్నికల పరిశీలకులు





**వరంగల్ జిల్లా, 16 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల పరిశీలకులు శ్రీమతి బాల మాయాదేవి ఖానాపూర్, నర్సంపేట, చెన్నారావుపేట్ మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, నర్సంపేట, వరంగల్ ఆర్డీవోలు ఉమారాణి, సుమ, జీఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, జిల్లా పశువర్ధక శాఖ అధికారి బాల కిషన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ఖర్చుల తుది ఖాతాలు తప్పనిసరి

### 45 రోజుల్లోపు సమర్పించాలి - ఏఈఓ సూచన

**కమలాపూర్, 16 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కమలాపూర్ మండలంలో ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన సర్పంచ్ మరియు వార్డు సభ్యుల అభ్యర్థులు (ఏకగ్రీవంగా ఎన్నికైనవారు సహా) తమ ఎన్నికల ఖర్చుల తుది ఖాతాలు (ఫైనల్ అకౌంట్స్) ను ఫలితాలు ప్రకటించిన తేదీ నుంచి 45 రోజుల్లోపు తప్పనిసరిగా సమర్పించాలని ఏఈఓ, కామలాపూర్ మండలం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ (టిసెక్) ఆదేశాలు మరియు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 (సెక్షన్%-%237) ప్రకారం, అభ్యర్థులు ఎక్సపెన్డిచర్ బుక్, బ్యాంకు స్టేట్మెంట్, బిల్స్ / వౌచర్స్ / రెసెప్ట్సు వంటి పత్రాలతో కలిసి తమ ఖర్చుల వివరాలను ఎంపీడీఓ కార్యాలయం, కామలాపూర్ మండలంలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. నిర్దేశించిన గడువులో ఖాతాలు సమర్పించని పక్షంలో, అది నిబంధనల ఉల్లంఘన (నాన్ - కంప్లెయిన్స్)గా పరిగణించబడుతుందని, ఎన్నికల నియమావళి ప్రకారం సంబంధిత అభ్యర్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని అభ్యర్థులందరికీ ఈ సమాచారాన్ని తక్షణమే తెలియజేయాలని ఏఈఓ ఆదేశించారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో ఏసీబీ సోదాలు

### రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన బిల్డింగ్ డివిజన్ డీఈ శ్రీనివాస్



GOVERNMENT OF TELANGANA ANTI-CORRUPTION BUREAU HONESTY OBJECTIVITY SINCERITY

**హైద్రాబాద్, డిసెంబర్ 16 (జై భీమ్ న్యూస్)**

ఉస్మానియా యూనివర్సిటీలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ డివిజన్ డీఈ శ్రీనివాస్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి చిక్కారు. ఓయూలో చేపట్టిన సివిల్ పనులకు సంబంధించిన బిల్లుల విషయంలో ఒక సివిల్ కాంట్రాక్టర్‌ను రూ. 11,000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధిత కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ముందస్తు ప్రణాళికతో వల వేసి, డీఈ శ్రీనివాస్‌ను లంచం తీసుకుంటున్న సమయంలో పట్టుకున్నట్లు సమాచారం. పట్టుబడిన నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, డీఈ శ్రీనివాస్ మరో రెండు నెలల్లో పదవీ విరమణ (రిటైర్‌మెంట్) చేయనున్నట్లు తెలిసింది. ఈ ఘటన ఉస్మానియా యూనివర్సిటీ వర్గాల్లో కలకలం రేపుతోంది. ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

## కేయూలో పరిశోధకుడు రమేష్ లునావత్‌కు డాక్టరేట్

**హన్మకొండ, 16 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధకుడు రమేష్ లునావత్ డాక్టరేట్ (పీహెచ్‌డీ) పొందారు. విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్‌ను అధికారికంగా ప్రకటించారు. డాక్టర్ రమేష్ లునావత్ "ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ ఇన్ ఇండియా : ఎ స్టడీ విత్ రిఫరెన్స్ టు ది ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఆఫెన్సెస్ (పోక్సో) యాక్ట్, 2012" అనే అంశంపై పరిశోధన చేసి థీసిస్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ పరిశోధనను న్యాయ శాస్త్ర విభాగానికి చెందిన విశ్రాంత ఆచార్యులు డాక్టర్ వై. పద్మజ రాణి పర్యవేక్షణలో నిర్వహించారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం, బుచ్చిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామ్ నాయక్ తండా నివాసి అయిన డాక్టర్ రమేష్ లునావత్ ప్రస్తుతం వరంగల్ కోర్టులో న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రమేష్ లునావత్‌ను ఘనంగా అభినందించారు.

## 1991 మంది పోలీస్ సిబ్బందితో మూడో విడత పంచాయతీ ఎన్నికల బందోబస్తు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**వరంగల్, డిసెంబర్ 16, 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**




గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ మండలాల్లో బుధవారం జరగనున్న ఎన్నికల బందోబస్తు కోసం మొత్తం 1991 మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. ఈ బందోబస్తులో 3 మంది డీసీపీలు, 5 మంది అదనపు డీసీపీలు, 16 మంది ఏసీపీలు, 29 మంది ఇన్‌స్పెక్టర్లు, 131 మంది ఎస్ఐలు, 339 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 1218 మంది కానిస్టేబుళ్లు, 258 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ సిబ్బంది కూడా బందోబస్తులో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అదనపు డీసీపీ స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జ్‌గా నియమించడంతో పాటు, రూట్ మొబైల్ టీంలు, షాడో పార్టీలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎస్ఐ, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలో కూడా పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, మొబైల్ పార్టీలు నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తాయని వెల్లడించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తక్షణమే తెలియజేయాలని ప్రజలకు కమిషనర్ సూచించారు.

## మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు

న్యూఢిల్లీ,డిసెంబర్ 16(జై భీమ్ న్యూస్): తెలంగాణలో మంత్రిమండలి విస్తరణపై చాలా రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు త్వరలో తెరపడే అవకాశం ఉంది. జనవరిలో కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం మంత్రిమండలిలో మరో ఇద్దరు మంత్రులను తీసుకోవడానికి వీలుంది, అంటే రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న ఇద్దరు లేదా ముగ్గురిని తొలగిస్తారనే ప్రచారం విస్తృతంగా జరిగింది. అయితే, ఈ విషయంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గ విస్తరణపై వస్తున్న ఊహాగానాలను మహేష్ గౌడ్ తోసిపుచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖలను తప్పిస్తారనే ప్రచారం జరిగింది. దీనిపై మహేష్ గౌడ్ స్పందిస్తూ, ఆ ఇద్దరు మంత్రులు కేబినెట్‌లో కొనసాగుతారని స్పష్టత ఇచ్చారు. కేబినెట్‌లో తీసివేతలు ఉండవని, కేవలం చేరికలే ఉంటాయని ఆయన అన్న మాటలు కొందరికి ఊరట కలిగించాయి. కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించిన తర్వాతే ఆయన ఈ ప్రకటన చేశారా లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చలు జరిగాయా అనే చర్చ రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. కొంతమంది మంత్రులపై వివిధ రకాల ఆరోపణలు ఉన్నాయని, సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా అధిష్టానానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. అయినప్పటికీ, వారిని తొలగించే అవకాశం లేదని, అయితే శాఖల మార్పు మాత్రం ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ ఇండికేషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. శాఖల మార్పులు చేసే విషయంలో కాంగ్రెస్ అధిష్టానమే తుది నిర్ణయం తీసుకుంటుంది, అయితే ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి కూడా కొంత స్వేచ్ఛను ఇచ్చినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణలో ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులు ఎవరిని వరిస్తాయనేది ప్రధానంగా చర్చనీయాంశమైంది. ఈ పదవుల కేటాయింపులో సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటారా లేదంటే కేబినెట్‌లో ప్రాతినిధ్యం దక్కని జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. జనవరిలో జరగబోయే ఈ విస్తరణతో కేబినెట్ పూర్తిస్థాయిలో కొలువుదీరే అవకాశం ఉంది.

# పంట అవశేషాల దహనం చేయవద్దు : ప్రకృతిని కాపాడండి



రైతులకు విస్తృత సందేశాలు ఇచ్చిన కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి

**కాజీపేట, 16 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రామీణ ప్రాంతాల్లో పంట కోత అనంతరం పంట అవశేషాలను దహనం చేయడం వల్ల కలిగే దుష్ప రిణామాలపై రైతులు ఆలోచించాలని కోరుతూ కాజీపేట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పింగిలి ప్రశాంత్ రెడ్డి హృదయాన్ని తాకేలా రైతులకు విస్తృత సందేశాలు అందించారు. "ఓ%ౌ% నా రైతన్నలారా, అక్కలారా..! దయచేసి ఒక్కసారి మనం చేస్తున్న పనిపై ఆలోచించండి. ఈ భూమాత మన ఒక్కరికి మాత్రమే కాదు%ౌ% సమస్త జీవకోటికి ఆధారం. మనకు తిండి పెట్టే భూమికే మంటలు పెట్టడం ఎంతవరకు సమంజసం?" అంటూ ఆయన రైతులను భావోద్వేగంతో కూడిన మాటలతో విజ్ఞప్తి చేశారు. పంట కోత తర్వాత సులువైన మార్గంగా భావించి పంట అవశేషాలకు నిప్పు పెట్టడం వల్ల భూమి సారత తగ్గిపోతుందని, నేలలో సహజంగా ఉండే సూక్ష్మజీవులు పూర్తిగా నశించిపోతాయని ఏసీపీ వివరించారు. ఇవే సూక్ష్మజీవులు భూమికి ప్రాణం పోసేవని, పంటలకు అవసరమైన పోషకాలు అందించే కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల భూమి కాలక్రమేణా నిర్జీవంగా మారి దిగుబడులు తగ్గిపోతాయని, దీని ప్రభావం కేవలం ప్రస్తుత రైతులపైనే కాకుండా రాబోయే తరాలపై కూడా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే మన భవిష్యత్తే ప్రశ్నార్థకమవుతుందని స్పష్టం చేశారు. అలాగే, పంట అవశేషాల వల్ల ఏర్పడే పొగ కారణంగా వాయు కాలుష్యం పెరిగి, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడేవారిపై తీవ్రమైన ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ఇది పర్యావరణ సమస్యగా మాత్రమే కాకుండా సామాజిక ఆరోగ్య సమస్యగా కూడా మారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంట అవశేషాల నిర్వహణకు పర్యావరణానికి హాని కలగని ప్రత్యామ్నాయ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. అవశేషాలను మట్టిలో కలపడం, సేంద్రియ ఎరువులుగా మార్చడం వంటి మార్గాలు భూమి సారతను పెంచుతాయని తెలిపారు. "ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత. భూమిని రక్షించుకుంటే భూతల్లి దీవెనలు మనకు అందుతాయి. పచ్చని ప్రకృతి మన వారసత్వం%ౌ% దానిని భవిష్యత్ తరాలకు కానుకగా అందిద్దాం" అని రైతులకు పిలుపునిచ్చారు. చివరగా, "భూమాతను, పర్యావరణాన్ని కాపాడుకుందాం%ౌ% పచ్చని ప్రకృతిలో పరవశిద్దాం%ౌ%" అంటూ రైతులను చైతన్యపరిచారు.



# మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తే

శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే లక్ష్యం: సీపీ అంబర్ కిషోర్ ఝా

**రామగుండం, డిసెంబర్ 16, 2025 (జై భీమ్ న్యూస్)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ మూడవ విడత ఎన్నికలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల మండలాల్లో మొత్తం 91 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో 852 పోలింగ్ కేంద్రాలు, 121 పోలింగ్ లొకేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాల్లో 102 గ్రామ పంచాయతీలు ఉండగా, 868 పోలింగ్ కేంద్రాలు, 128 పోలింగ్ లొకేషన్లలో పోలింగ్ నిర్వహించనున్నట్లు వివరించారు. మొత్తంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1720 పోలింగ్ కేంద్రాలు ఉండగా, వాటిలో 1167 సాధారణ పోలింగ్ కేంద్రాలు, 563 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు సీపీ వెల్లడించారు. ఎన్నికల భద్రతను దృష్టిలో ఉంచుకుని సుమారు 1700 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బందోబస్తులో 2 మంది డీసీపీలు, 7 మంది ఏసీపీలు, 32 మంది సీఐలు, 97 మంది ఎస్ఐలు, 270 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 520 మంది కానిస్టేబుళ్లు, 240 మంది హోం గార్డులు, 190 మంది ఆర్మ్డ్ సిబ్బంది, 54 క్యూఆర్టీ టీమ్స్, 57 రూట్ మొబైల్ పార్టీలు మరియు ఇతర విభాగాలకు చెందిన సుమారు 200 మంది సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. సున్నితమైన, అత్యంత సున్నితమైన (క్రిటికల్) పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఓటింగ్, కౌంటింగ్ ప్రక్రియల సమయంలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం రవాణా, డబ్బు పంపిణీ వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విజ్ఞప్తి చేశారు.



# డీఆర్‌సీ కేంద్రాల పరిశీలన: ఫేస్-3 ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సమీక్ష



**వికారాబాద్, డిసెంబర్ 16 (జై భీమ్ న్యూస్)**

ఫేస్-3 గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ మంగళవారం రోజు జిల్లాలోని పలు డీఆర్‌సీ కేంద్రాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కుల్కచర్ల, దోమ, పరిగి పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీఆర్‌సీ కేంద్రాలను ఎస్పీ పరిశీలించి, బ్యాలెట్ బాక్సుల పంపిణీ, రవాణా మరియు తిరిగి భద్రపరిచే ప్రక్రియలపై అధికారులతో వివరంగా సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పొరపాట్లకు తావు లేకుండా, పటిష్టమైన భద్రత మధ్య నిర్వహించాలన్నారు. ముఖ్యంగా రవాణా మార్గాలలో బందోబస్తు, డీఆర్‌సీ కేంద్రాలలో పోలీస్ పహారా, ఎన్నికల సామాగ్రి భద్రతపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్నేహ మెహ్రా సూచించారు.

# అటవీ భూములను ఆక్రమించిన కొండగట్టు

దేవాదాయ శాఖ అటవీశాఖ నోటీసులు
చర్చనీయాంశంగా మారిన వ్యవహారం

**జగిత్యాల,డిసెంబర్ 16(జై భీమ్ న్యూస్):**

జగిత్యాల జిల్లాలో ఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ప్రస్తుతం అటవీ శాఖ, దేవాదాయ శాఖ మధ్య కీలక వివాదానికి కేంద్రంగా మారింది. అటవీ శాఖ అధికారులు ఆలయ నిర్వహణ కమిటీకి నేరుగా షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో, భక్తులలో మరియు స్థానికులలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అటవీ శాఖ అధికారులు జారీ చేసిన నోటీసులలో, ఆలయ నిర్వహణ కమిటీ 684 బ్లాక్ అటవీశాఖ పరిధిలోని దాదాపు 6 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించారని స్పష్టంగా ఆరోపించారు. ఈ ఆక్రమణ భూమిలో అక్రమ నిర్మాణాలు జరిగాయని, ఇది అటవీ సంరక్షణ చట్టాలను ఉల్లంఘించడమేనని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా, ఈ ఆరు ఎకరాల విస్తీర్ణంలోనే అన్నదాన సత్రం, వాటర్ ఎ÷-లాంట్, వాహన పూజ షెడ్, ఎగ్జిక్యూటివ్ బిల్డింగ్, సాగర్ గెస్ట్ హౌస్, పబ్లిక్ టాయిలెట్స్ వంటి ఆలయానికి సంబంధించిన ముఖ్యమైన కట్టడాలు ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో అటవీ శాఖ ఫారెస్ట్ కన్సర్వేషన్ యాక్ట్ కింద నోటీసులు జారీ చేసింది. అటవీ భూమిలో నాన్-ఫారెస్ట్ పనులు చేపట్టడానికి కన్సర్వేషన్ యాక్ట్ 2ం ప్రకారం కేంద్ర అటవీ శాఖ అనుమతులు తప్పనిసరి అని నోటీసులో స్పష్టంగా పేర్కొనబడింది. అంతేకాకుండా, ఫారెస్ట్ వైల్డ్‌లైఫ్ కన్సర్వేషన్ యాక్ట్‌లోని 3ం మరియు 3ః సెక్షన్ల కింద ఈ నోటీసులు ఇవ్వబడ్డాయి. ఈ నోటీసులకు తగిన వివరణ ఇవ్వని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ ఆలయ అధికారులను హెచ్చరించింది. అయితే, ఇంతటి కీలకమైన అంశంపై ఎండోమెంట్, అటవీ శాఖ అధికారులు ఇద్దరూ మౌనం వహించడం, ఈ నోటీసుల గోప్యతపై పలు సందేహాలను మరియు అనుమానాలను పెంచుతోంది. శతాబ్దాల నాటి పురాతన ఆలయాన్ని ఇలా టా÷-గ్గ్÷ట్ చేయడంపై భక్తులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొండగట్టు అంజన్న సన్నిధిపై జరిగిన ఈ చర్యను భక్తులు విశ్వాసాలపై దాడిగా అభివర్ణిస్తూ మండిపడుతున్నారు. దేవాదాయ శాఖ వర్సెస్ అటవీ శాఖ మధ్య నెలకొన్న ఈ వివాదం, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో మానుకోటలోనే ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్‌లో భారీ ర్యాలీ, మానవహారం




**మహబూబాబాద్, 16 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను మానుకోట (మహబూబాబాద్)లోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అఖిలపక్ష కమిటీ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద సెంటర్ వద్ద మానవహారం చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. డిపోను మానుకోట నుంచి వేరే జిల్లాకు తరలించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ప్రాజెక్టు మానుకోట ప్రాంత అభివృద్ధికి కీలకమని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. జిల్లాకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, రాజకీయ లెక్కలతో అభివృద్ధి పనులను దూరం చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ఉపాధ్యాయ, వృత్తి సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ యూ, విజేఎస్, కాంగ్రెస్, టీఆర్ఎస్, సిపిఐఎంఎల్ (ఎన్డి), టీడీపీ, టీపీజేఏసీ, ఎల్.హెచ్.పీ.ఎస్, వడ్డెర సంఘం, రజక సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం, ప్రైవేట్ అధ్యాపకుల సంఘం, తెలంగాణ కళాకారుల సంఘం, మేరు సంఘం తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిగణలోకి తీసుకుని రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను మానుకోటలోనే ఏర్పాటు చేయాలని వారు స్పష్టం చేశారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు నిషేధాజ్ఞలు

పంచాయతీ ఎన్నికలు: 18వ తేదీ ఉదయం వరకు నిషేధాజ్ఞలు అమలు

**వరంగల్, డిసెంబర్ 16, 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికల సందర్భంగా వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద రాష్ట్ర ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పోలీస్ కమిషనర్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ నెల 17న జరగనున్న మూడవ విడత పోలింగ్ నేపథ్యంలో, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా 18వ తేదీ ఉదయం 10 గంటల వరకు నిషేధాజ్ఞలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటాన్ని నిషేధించినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

# డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసుల్లో ముగ్గురికి జైలు శిక్ష, 18 మందికి జరిమానా

**వరంగల్, డిసెంబర్ 16, 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 21 మంది వ్యక్తులను మేజిస్ట్రేట్ శ్రీ కె. లక్ష్మీనారాయణ ఎదుట హాజరుపరచగా, ముగ్గురికి జైలు శిక్ష విధించగా, మిగతా వారికి జరిమానాలు విధించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ చర్యలు చేపట్టారు. డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసుల్లో బాలాజీ అశోక్ (ఆటోనగర్, వరంగల్), బాధవత్ సంతోష్ (పర్వతగిరి), అంబటి శ్రీధర్ (కాట్రపల్లి) అనే ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్ష విధించగా, వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. మిగిలిన 18 మందికి మొత్తం రూ. 18,900 జరిమానా విధించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపిన ఒక వ్యక్తికి రూ. 500 జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. డ్రంకెన్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు కొనసాగుతాయని వరంగల్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

# నేడు మూడో విడత పంచాయితీ సమరం

పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
మధ్యాహ్నం కౌటింగ్..వెంటనే ఫలితాల ప్రకటన
నేటితో పూర్తి కానున్న పంచాయితీ ఎన్నికల వ్యవహారం

**హైదరాబాద్,డిసెంబర్ 16(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం 182 మండలాల్లోని 3,752 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మూడో విడతలో మొత్తం 4,159 సర్పంచి స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 394 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 3,752 సర్పంచి స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 36,425 వార్డులకుగాను 7,908 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 28,410 వార్డులకు 75,725 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. 11 సర్పంచి స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. రెండు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిలిపివేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 1 గంటవరకు పోలింగ్ నిర్వహించి అనంతరం 2 నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరిగే గ్రామాల్లో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి. ర్యాలీలకు అనుమతి లేదు. ఈ ఎన్నికతో ఇక పంచాయితీ ఎన్నికల తంతు పూర్తవుతుంది. మొత్తం గ్రామాల్లో కొత్త సర్పంచ్‌ల పాలన సాగనుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# కుటుంబ వేధింపులపై మానవ హక్కుల సంస్థకు ఫిర్యాదు

పెద్దపల్లి జిల్లా మహిళా పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు





**పెద్దపల్లి, 16 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లా కమన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన పల్లెపు రజిత (భర్త.. పల్లెపు రాజ్ కుమార్) కుటుంబ సమస్యలతో బాధపడుతూ బి/జి మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థను ఆశ్రయించారు. వీరికి ఇద్దరు పిల్లలు ౹ఒక పాప, ఒక బాబు ఉన్నారు. భర్తతో ఏర్పడిన గొడవల నేపథ్యంలో, అత్త తన కొడుకుకు మరో పెళ్లి చేస్తానని బెదిరిస్తూ, భర్తను తన వైపు తిప్పుకొని తనను మానసికంగా వేధిస్తున్నారని రజిత ఆవేదన వ్యక్తం చేస్తూ సంస్థ పెద్దపల్లి జిల్లా చైర్మన్ అలువాల రాజేందర్ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే స్పందించిన అలువాల రాజేందర్, బాధిత మహిళకు "అధైర్యపడవద్దు%౯%మేమున్నాం" అంటూ భరోసా ఇచ్చారు. అనంతరం మహిళ విభాగం పెద్దపల్లి జిల్లా చైర్మన్ ఆముదాల అరుణ మరియు వైస్ చైర్మన్ వీరబోయిన నవ్య గారి ఆధ్వర్యంలో బాధితురాలిని పెద్దపల్లి జిల్లా మహిళా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ మహిళా పోలీస్ అధికారి ఎస్ఐకి సమస్యను వివరించి, భర్త మరియు అత్తను పిలిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటూ, కౌన్సిలింగ్ ద్వారా దంపతులను కలిపే ప్రయత్నం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కుటుంబ సమస్యను సానుకూలంగా పరిష్కరించి, బాధిత మహిళకు న్యాయం చేయాలని మానవ హక్కుల సంస్థ విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా బి/జి మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న మానసిక, కుటుంబ వేధింపులను సహించబోమని, బాధితులకు న్యాయం జరిగే వరకు తమ సంస్థ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికై 9550053876నంబర్ ని సంప్రదించాలని అలువాల రాజేందర్ బి/జి మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ పెద్దపల్లి జిల్లా చైర్మన్ తెలిపారు.

## హనుమకొండలో ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి డిజిటల్ మార్కెటింగ్, ఈ-కామర్స్ వర్క్‌షాప్

**హన్మకొండ, డిసెంబర్ 16(జై భీమ్ న్యూస్)**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఈ), భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈలు మరియు స్టార్టప్‌ల కోసం డిజిటల్ మార్కెటింగ్, ఈ%-%కామర్స్‌ను వ్యాపారంలో సమగ్రపరచడంపై జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు తెలిపారు. ఈ వర్క్‌షాప్ డిసెంబర్ 19, 2025న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో జరగనుంది. కార్యక్రమంలో డిజిటల్ సాధనాల ద్వారా మార్కెటింగ్ సామర్థ్యాన్ని పెంపొందించడం, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత టూల్స్ వినియోగం, ఒ.ఎన్.డీ.సీ సహా ఈ%-%కామర్స్ వేదికల ద్వారా ఉత్పత్తుల మార్కెటింగ్‌పై అవగాహన కల్పించనున్నారు. అలాగే ఎంఎస్ఎంఈలకు మద్దతుగా అమలులో ఉన్న ప్రొసీర్మెంట్ అండ్ మార్కెటింగ్ సపోర్ట్ (పిఎంఎస్) పథకంపై సమాచారం అందించనున్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొనదలచిన వారు మరిన్ని వివరాల కోసం ఎం. నవీన్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ అండ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, ఎంఎస్ఎంఈ %-%డిఎఫ్ఓ హైదరాబాద్ (9885832642 %-% వాట్సాప్) ను సంప్రదించాలని తెలిపారు.

## బిఎల్‌వో నిర్లక్ష్యంతో ఓట్లు కోల్పోయాం

నార్నూర్ గ్రామస్థుల ఆందోళన

**ఆదిలాబాద్,డిసెంబర్ 16(జై భీమ్ న్యూస్):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు ఓటర్ జాబితా లో తమ పేర్లు లేకుండా చేసిన బూత్ లెవల్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం ఖైరదట్వా గ్రామస్థులు డిమాండ్ చేశారు. బీఎల్‌వోపై చర్యలు తీసుకోకపోతే సర్పంచ్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. మంగళవారం ఈ మేరకు గ్రామంలోని కుమ్రం భీం విగ్రహం వద్ద గ్రామస్థులు డిమాండ్ చేశారు. బీఎల్‌వో విద్వాన్ నిర్లక్ష్యంతో ఓటర్ జాబితాలో 75 మంది ఓటు హక్కును కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 70 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకున్నా నేటికి జాబితాలో చోటు దక్కలేదని వాపోయారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించిన ఐదుగురి పేర్లు సర్పంచ్ ఎన్నికల జాబితాలో లేకపోవడం శోచనీయమన్నారు. ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసేందుకు కొందరి వద్ద బీఎల్‌వో రూ. వంద తీసుకొన్నట్లు ఆరోపించారు. అధికారులు స్పందించి బీఎల్‌వోపై తక్షణమే చర్యలతో పాటు విధుల నుంచి తొలగిస్తేనే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేయిస్తామని స్పష్టం చేశారు. లేనిపక్షంలో వచ్చే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాడవి భగ్ వంత్ రావ్, మరప జాకు, తోడసం మోతిరం, పేందూర్ రాము, మాడవి జయవంత్ రావు, యూత్ అధ్యక్షుడు కుమ్ర చతుర్రావ్ తదితరులున్నారు.

# తెలంగాణ తల్లికి అవమానం!

గ్లోబల్ సమ్మిట్ అనంతరం ఫ్యూచర్ సిటీలో నిర్లక్ష్యానికి గురైన విగ్రహం

**హైదరాబాద్, డిసెంబర్ 16 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి, ఉద్యమ త్యాగాలకు ప్రతీకగా భావించే తెలంగాణ తల్లి విగ్రహానికి తీవ్ర అవమానం జరిగింది. అంతర్జాతీయ ప్రతిష్ఠ కలిగిన గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమం ముగిసిన వెంటనే, ఫ్యూచర్ సిటీ పరిధిలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సిబ్బంది నిర్లక్ష్యంగా కింద పడేయడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు తెలంగాణ తల్లి విగ్రహాన్ని అత్యంత ఆర్భాటంగా ప్రదర్శించారు. అయితే కార్యక్రమం ముగిసిన అనంతరం, అదే విగ్రహాన్ని సరైన గౌరవం లేకుండా తొలగించి కింద పడేయడం ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ తల్లి భావన ప్రజల గుండెల్లో ఎంతటి స్థానం కలిగి ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలాంటి ప్రతీకను కేవలం ఒక డెకరేషన్ వస్తువులా భావించి వ్యవహరించడం దురదృష్టకరమని మేధావులు, ఉద్యమకారులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రతీకలను వేదికలపై అలంకారంగా ఉపయోగించి, అనంతరం వాటిని నిర్లక్ష్యంగా వదిలేయడం సరైన పద్ధతి కాదని విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలు వైరల్ కావడంతో ప్రజల్లో మరింత ఆగ్రహం వ్యక్తమవుతోంది. "ప్రపంచానికి తెలంగాణ గౌరవాన్ని చూపించాలనుకునే ప్రభుత్వం, ముందుగా తెలంగాణ తల్లిని గౌరవించడం నేర్చుకోవాలి" అంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా, విగ్రహాల నిర్వహణకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి, అలాగే ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ ఘటనపై ఇప్పటివరకు సంబంధిత అధికారుల నుంచి అధికారిక స్పందన లేకపోవడం గమనార్హం.



## అధిక వడ్డీలతో ప్రజల నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారి అరెస్ట్ - రిమాండ్

**ఆదిలాబాద్, 16 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ ప్రజలను మోసగిస్తూ, అప్పు పేరుతో ఇళు ్లు, స్థలాలు రాయించుకుంటున్న వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆదిలాబాద్ టూ టౌన్ సీఐ కె. నాగరాజు తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక చర్యల్లో భాగంగా ఓ వడ్డీ వ్యాపారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన యాస్మిన్ ఫిర్దూస్ (30), డబ్ల్యూ/ఓ మహమ్మద్ రఫీ, సుందరయ్య నగర్‌కు చెందిన మహిళ తన మరిది కూతురు వివాహ అవసరాల నిమిత్తం గత ఏడాది మే నెలలో రూ.15 లక్షలు ఆరు శాతం వడ్డీకి నిందితుడైన మహమ్మద్ తాషావర్ అహ్మద్ (55), లేట్ మహమ్మద్ నసీర్ అహ్మద్ కుమారుడు, దేవరకొండ బస్తి, బంజారాహిల్స్, హైదరాబాద్ వద్ద అప్పుగా తీసుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అప్పు ఇవ్వడానికి ముందుగా బాధితురాలి ఇంటిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్న నిందితుడు, అనంతరం వడ్డీకి డబ్బులు ఇచ్చినట్లు తేలింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, నిందితుడు వడ్డీ వ్యాపారం చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నాడని నిర్ధారణ కావడంతో ఆయనను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నాగరాజు తెలిపారు. ప్రజలు అధిక వడ్డీలకు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని, ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులు, అధికారిక ఆర్థిక సంస్థలను మాత్రమే సంప్రదించాలని ఆయన సూచించారు. అప్పు పేరుతో ఇళ్లు, స్థలాలు రాయించుకున్న వడ్డీ వ్యాపారులపై సమాచారం అందిస్తే పోలీసుల ద్వారా తగిన సహాయం అందిస్తామని తెలిపారు.

## ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ బాబు ఆలోచన

మరికొద్ది నెలలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం

ఏవియేషన్ అభివృద్ధి ఘనత ప్రధాని మోడీదే

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

**విశాఖపట్నంఅమరావతి,డిసెంబర్16(జై భీమ్ న్యూస్):**

విశాఖ ప్రపంచానికే కేంద్రంగా తయారవుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు నుంచి పుట్టినది ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అని చెప్పుకొచ్చారు. మరికొద్ది నెలలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభమవుతుందని.. మరో నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ఏవియేషన్ బాగా ప్రాచుర్యం పొందుతోందన్నారు. మనదేశంలో ఏవియేషన్ అభివృద్ధి చెందుతుందంటే ఈ ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని తెలిపారు. ప్రతి ఏటా 12 శాతం గ్రోత్ రేట్‌తో ఏవియేషన్ రంగం ఎదుగుతోందన్నారు. సాధారణ వ్యక్తి విమానంలో ప్రయాణం చేసే స్థాయికి భారతదేశం ఎదిగిందని తెలిపారు. భవిష్యత్‌లో ఎయిర్ క్రాఫ్ట్ సంఖ్య ఎనిమిది వేలకు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు అవుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏవియేషన్ విశ్వవిద్యాలయాలకు జీఎంఆర్ - మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ కేంద్రంగా ఉంటుందని కేంద్రమంత్రి చెప్పారు.

ఏవియేషన్ రంగంలో శిక్షణ కోసం ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వస్తారన్నారు. ఉత్తరాంధ్రలో పూసపాటి కుటుంబం ఉండడం అందరి అదృష్టమన్నారు. కోట్ల విలువచేసే భూమిని పూసపాటి కుటుంబం విద్యకు ఇస్తున్నారని తెలిపారు. ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీకి 136 ఎకరాల భూమిని ఇచ్చారని అన్నారు. భవిష్యత్ తరాలకు ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విమానయాన రంగంలో ట్రైనింగ్ కెపాసిటీ ఇంకా పెరగాల్సి ఉందని.. దీనికి జీఎంఆర్ - మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఉపయోగపడుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వచ్చే నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విశాఖలో రాడిసన్ బ్లూ రిసార్టులో రాష్ట్ర మంత్రి లోకేశ్ సమక్షంలో జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఎయిర్‌పోర్టును ప్రారంభించాలనుకున్నామని.. కానీ ఒక నెల ముందుగానే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎడ్యుసిటీ ఉంటే ఎన్నో విద్యాలయాలు, యూనివర్సిటీలు పెట్టుకోవచ్చన్నారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉపకరిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న భోగాపురం ప్రాంతాన్ని తొలి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా ప్రభుత్వం నిలపనుంది. దీనిలో భాగంగా విజయనగరం-విశాఖపట్నం సరిహద్దుల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు చేయనుంది. గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, జీఎంఆర్ గ్రూప్ సంస్థల ఛైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు ఈ ప్రాజెక్టులో కీలకం కానున్నారు. దీనికి జీఎంఆర్-మాన్సాస్ ఎడ్యు సిటీ ప్రాజెక్ట్‌గా నామకరణం చేశారు.

## జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు



**జడ్చర్ల, డిసెంబర్ 16 (జై భీమ్ న్యూస్)**

జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, "బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచినా నేను చంపేస్తా" అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థులు తన వద్దకు వచ్చి గెలిపించమని బతిమాలుతున్నారని, అయినప్పటికీ వారు గెలిచినా సహించబోనని వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇక బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి నిధులు ఇవ్వబోనని, ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరు చేయబోనని అనిరుధ్ రెడ్డి చెప్పినట్లు ప్రత్యర్థి పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు ఎన్నికల కోడ్‌కు విరుద్ధమని, ప్రజలను బెదిరించే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఈ వ్యవహారంపై ఎన్నికల సంఘం స్పందించాలని, ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది.

## పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాల పరిశీలన

జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు





**హన్మకొండ, 16 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు మంగళవారం హనుమకొండ జిల్లాలోని పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్%-%రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు. జిల్లాలోని నడికూడ, శాయంపేట, ఆత్మకూర్ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లతో సమావేశమై పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు సంబంధించిన పలు అంశాలపై సూచనలు చేశారు. అలాగే కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి, ఎలాంటి లోపాలకు తావు లేకుండా ఎన్నికలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, శాయంపేట ఎంపీడీవో ఫణిచంద్ర, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నడికూడ ఎంపీడీఓ రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ బాస్ మదిలో పోలీస్ ప్రతిష్ట

**తెలంగాణ పోలీస్ శాఖకు దొరికిన ఆణిముత్యం**
**రాష్ట్ర పోలీస్ బాస్ శివధర్ రెడ్డి ఐపీఎస్**
**పేదల పక్షాన నిలిచిన ప్రజాసేవకుడు డీజీపీ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

నిత్యం పేద ప్రజల సేవ కోసం పరితపించే అధికారులను చూడటం అరుదైన విషయమని,అలాంటి అరుదైన ఉన్నతాధికారులు తారసపడినప్పుడు వారికి గౌరవం తెలియజేయాలనే భావన సహజంగా కలుగుతుందని జై భీమ్ సంస్థల వ్యవస్థాపక చైర్మన్, డాక్టర్ బరిగెల శివ అన్నారు. అటువంటి మహానుభావుల్లో తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ ఒకరని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచే పోలీస్ శాఖలో క్రమశిక్షణ, బాధ్యత, ప్రజా సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఆయన తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు ఎదుర్కొనే సమస్యలను సున్నితంగా అర్థం చేసుకుని, వారికి పోలీస్ శాఖ చూపించాల్సిన శ్రద్ధ, భరోసా, న్యాయం అంశాలపై డీజీపీ కార్యాలయం నుంచే స్పష్టమైన ప్రణాళికలు రూపొందించి, రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. మంగళవారం డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర పోలీస్ బాస్ శివధర్ రెడ్డి ఐపీఎస్‌ను జై భీమ్ సంస్థల వ్యవస్థాపక, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ మర్యాదపూర్వకంగా కలిసి, తన అభిమానాన్ని,గౌరవాన్ని మరోసారి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ భేటీలో సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ వంటి కీలక అంశాలపై సానుకూల చర్చ జరిగినట్లు డాక్టర్ బరిగెల శివ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అత్యంత పేద ప్రజలకు అందుతున్న న్యాయ ప్రక్రియలను లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. ప్రజాసేవ కోసం నిజాయితీగా పనిచేసే పోలీస్ అధికారులకు సంపూర్ణ సహకారం అందిస్తూ, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించే అధికారులపై కఠినంగా వ్యవహరిస్తున్న డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ యొక్క దృఢ సంకల్పం రాష్ట్ర పోలీస్ శాఖను క్రమబద్ధమైన, క్రమశిక్షణతో కూడిన వ్యవస్థగా తీర్చిదిద్దుతోందని కొనియాడారు. ఇలాంటి మరెన్నో సేవల ద్వారా తెలంగాణ ప్రజలకు మరింత మేలు చేకూరాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని డాక్టర్ బరిగెల శివ తెలిపారు.



# రాష్ట్ర పోలీస్ చట్టాలకు రక్షణకర్తలు


**రాష్ట్ర పోలీస్ శాఖ విలువలు రాజ్యాంగ రక్షణలో దాగివున్నాయి.**
**రాజ్యాంగ విలువలకు భరోసా.. లా అండ్ ఆర్డర్‌కు బలమైన చేయి**
**సీనియర్ ఐపీఎస్ మహేష్ భగవత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జీవిని సంస్థల చైర్మన్**

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

రాష్ట్ర పోలీస్ చట్టాలకు పోలీసు ఉన్నతాధికారులే రక్షణగా నిలుస్తున్నారని డాక్టర్ బరిగెల శివ తన మనసులోని మాటను వ్యక్తపరిచారు.తెలంగాణ రాష్ట్రంలో భారత రాజ్యాంగానికి రక్షణగా నిలుస్తున్నది పోలీసు ఉన్నతాధికారులేనని కితాబిచ్చారు.దేశమంతా ఇలాంటి పద్ధతులనే పాటిస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే ప్రయత్నాన్ని ముమ్మర పరచాలన్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటే పేద ప్రజలకు ఎక్కువగా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర లా అండ్ ఆర్డర్ అదనపు డీజీపీ, సీనియర్ ఐపీఎస్ అధికారి మహేష్ భగవత్ ను డాక్టర్ బరిగెల శివ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ భేటీలో బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ పరిరక్షణ, అణగారిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం-శాంతి భద్రతల పరిరక్షణ వంటి అంశాలపై సుదీర్ఘంగా, సానుకూలంగా చర్చ జరిగింది.సమాజంలో చట్టపాలన బలోపేతం కావాలంటే ప్రజాసంఘాలు - ప్రభుత్వ యంత్రాంగం మధ్య సమన్వయం అత్యవసరం అని ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తమైంది.జై భీమ్ సంస్థలు చేపడుతున్న సామాజిక చైతన్య కార్యక్రమాలను డాక్టర్ బరిగెల శివ వివరించగా, అవి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉన్నాయని సీనియర్ ఐపీఎస్ మహేష్ భగవత్ అభినందించారని గర్వపడ్డారు.



# కర్ల మృతి ఘటనపై డీజీపీకి వినతి






**పూర్తి ఆధారాలతో మెమోరాండం అందజేసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ**

హైద్రాబాద్, 16 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)

కోదాడలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన కర్ల రాజేష్ మాదిగ కస్టడీ మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మృతుడి తల్లి కర్ల లలితమ్మతో కలిసి, ఘటనకు సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాలు, పత్రాలతో కూడిన మెమోరాండంను డీజీపీకి అందజేశారు. కర్ల రాజేష్‌ను ఏ ఫిర్యాదు, ఏ ఎఫ్ఐఆర్ లేకుండానే చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకుని తీవ్ర చిత్రహింసలు పెట్టారని, అదే అతని మరణానికి కారణమని మంద కృష్ణ మాదిగ డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. నవంబర్ 4 నుంచి 9 వరకు రాజేష్‌ను అక్రమంగా కస్టడీలో ఉంచినట్లు అనేక ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఈ ఘటనలో చిలుకూరు ఎస్సై, కోదాడ రూరల్ సీఐతో పాటు ఇతర పోలీసు సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీజీపీని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన మంద కృష్ణ మాదిగ, దేశంలోనే అరుదైన కస్టడీ డెత్‌లలో ఇది ఒకటని వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు జరిగిన లాకప్ డెత్‌లు ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత జరిగాయని, అయితే ఎలాంటి ఫిర్యాదు లేకుండా అక్రమ కస్టడీలో పెట్టి హింసించి చంపిన ఘటన మాత్రం కర్ల రాజేష్‌దే అని అన్నారు.



రాజేష్‌ను తీసుకెళ్లిన పోలీసులు, ఐదు రోజుల పాటు తల్లి పోలీస్ స్టేషన్‌కు భోజనం తీసుకొచ్చిన అంశాలు, కోర్టులో నడవలేని స్థితిలో ఉండగా ఇంజక్షన్ వేయించిన ఘటనలపై పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ కేసులో సీసీటీవీ ఫుటేజ్‌లు, కాల్ డేటా, లొకేషన్ వివరాలు బయటపెట్టాలని, నిపుణులైన ఫోరెన్సిక్ వైద్యులతో రీ%-%పోస్టుమార్టం చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగంపై మర్డర్ కేసు, ఎస్సీ%-%ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. డీజీపీ స్పందిస్తూ ఈ ఘటనపై త్వరలోనే విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవిందు నరేష్ మాదిగ, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి రాజు మాదిగ, హైకోర్టు అడ్వకేట్ దున్న అంబేద్కర్, కర్ల రాజేష్ తమ్ముడు కర్ల కమల్ తదితరులు పాల్గొన్నారు.

# సీపి సజ్జనార్ సేవలు సజీవం

**హైదరాబాద్ పరిరక్షణకు గట్టి పునాదులు వేస్తున్న సీపి సజ్జనార్**
**ప్రజా చైతన్యంతో పాటు అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు.**
**ప్రధాన కేసుల చేదింపులో ప్రత్యేక గుర్తింపు పొందిన అధికారి**
**హైదరాబాద్ పోలీస్ శాఖకు కొత్త ఒరవడిని స్థాపిస్తున్నారు**





హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :

ఏ శాఖలోనైనా అధికార హోదాను బట్టి అధికారికి గౌరవ మర్యాదలు దక్కుతాయి గాని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ విషయంలో విభిన్నమైన భావాలు వినిపిస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధికి సీపి సజ్జనార్ రూపంలో నూతనమైన రక్షణ లభిస్తుంది తెలిపారు.హైదరాబాద్ పరిరక్షణ కోసం సిపి సజ్జనార్ ప్రత్యేకమైన రక్షణ కవచాన్ని స్థిర పరుస్తున్నారని అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ హైదరాబాద్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం సిపి సజ్జనార్ తో కీలక భేటీ జరగగా హైదరాబాదులో జరుగుతున్న పోలీస్ విధులు రాష్ట్రవ్యాప్తంగా ఆకర్షణగా నిలుస్తున్నాయని బేటీలో ప్రస్తావించుకున్నారు. ప్రతిరోజు ప్రతిష్టాత్మకమైన సాహసంతో ఉన్నతాధికారిగా విధులు నిర్వహించడం సీపి సజ్జనార్ ఐపీఎస్ కు ఎంతో ఇష్టమని దానిని రాష్ట్ర ప్రజలందరూ గుర్తిస్తున్నారని ప్రత్యేకించి తెలిపారు. రాష్ట్రమంతా హైదరాబాదు లాంటి సేవలందించబడాలని ఎంతో ప్రత్యేకంగా ఎదురు చూస్తున్నారని తెలిపారు.

# పోలీసులకు చిక్కిన 17మంది మావోలు

**పట్టుబడ్డ వారిలో కీలక నేత చొక్కారావు?**

ఆదిలాబాద్,డిసెంబర్16(జై భీమ్ న్యూస్):

మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది. మావోయిస్టు అధినేత చొక్కరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ )లో 15 మంది మావోయిస్టులు పోలీసులకు చిక్కారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్టు సమాచారం. అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారందనీ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మావోయిస్టులు పట్టుబడటంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.


# కెసిఆర్ వచ్చినా..కెటిఆర్ పాదయాత్ర చేసినా ఏం లాభం

**తెలంగాణలో బిఆర్ఎస్‌కు కాలం చెల్లిందన్న ఆది శ్రీనివాస్**

హైదరాబాద్,డిసెంబర్16(జై భీమ్ న్యూస్):

కెసిఆర్ బయటకు వచ్చినా..కెటిఆర్ పాదయత్ర చేసినా ఉపయోగమేమిటని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు వచ్చినా చేసేదేమీ లేదన్నారు. కేటీఆర్ పాదయత్ర చేసి ఏం సాధిస్తారని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో చేయనిది సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్లలో చేశారని.. పాదయాత్ర చేస్తే కేటీఆర్‌కు ఈ విషయం అర్థమవుతుందన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌పై ఆది శ్రీనివాస్ నిప్పులు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫారం ఇచ్చినా కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎందుకు ఓడిపోయారంటూ సందేహం వ్యక్తం చేశారు. కేటీఆర్ తొలిసారి 171 ఓట్ల మెజార్టీతో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారని.. కానీ తాను మొదటి సారి 14,561 ఓట్లతో విజయం సాధించానని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. తండ్రి చాటు బిడ్డగా కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను కష్టపడి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అయితే కేసీఆర్ మనవడు అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యారని.. కానీ రేవంత్ మనవడు ప్రయివేట్ కార్యక్రమానికి వచ్చారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వివరించారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు.. మూడు దశల్లో జరుగుతున్నాయి. రేపటితో అంటే డిసెంబర్ 17వ తేదీ మూడో దశతో ఈ ఎన్నికల పక్రియ ముగియనుంది. అయితే రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కొన్ని స్థానాలను గెలుచుకుంది. ఈ ఫలితాలు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను స్పష్టం చేస్తున్నాయని కేటీఆర్ ఇప్పటికే ప్రకటించారు. రోవైపు డిసెంబర్ 19వ తేదీన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయలని హామీలు, తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలు, ఏపీ ప్రభుత్వం చేపట్టనున్న పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్ట్ అంశం, తెలంగాణలో ప్రాజెక్ట్ అంశాలను కేసీఆర్ ప్రస్తావించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మరోవైపు తెలంగాణలో పాదయాత్ర చేపట్టనున్నట్లు కేటీఆర్ ఇప్పటికే ప్రకటించారు. కేటీఆర్ చేపట్టే ఈ యాత్ర వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరదంటూ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శిస్తున్న విషయం విదితమే.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV



# రౌడీ జనార్ధన్‌గా వస్తోన్న విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రవికిరణ్ కోల దర్శకత్వంలో 'రౌడీ జనార్దన్' పేరుతో ఓ చిత్రం రూపొందుతోంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. కీర్తి సురేశ్ కథానాయిక. ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న సంగతి తెలిసిందే. ఈనెల 18న దిల్‌రాజు పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే దీనికి సంబంధించి విజయ్ డబ్బింగ్ పూర్తి చేసినట్లు తెలిసింది. ఇది కోనసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. దీంట్లో ఓ అందమైన ప్రేమకథ మిళితమై ఉంటుంది. విజయ్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో అలరించనున్నారు.

# ఓజి విజయంతో పవన్ ఖుషీ

**డైరెక్టర్ సుజిత్‌కు కారు బహుకరణ**





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు చాలా రోజుల తర్వాత బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. చాలా రోజుల తర్వాత పవన్‌కి ఓజీ రూపంలో బ్లాక్ బస్టర్ రావడంతో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. అయితే 'ఓజీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం.. నటుడు పవన్ కళ్యాణ్ చిత్ర దర్శకుడు సుజిత్ కు అద్భుతమైన బహుమతిని అందించారు. 'ఓజీ' సాధించిన అద్భుత విజయానికి సంతోషించిన పవన్ కళ్యాణ్, దర్శకుడు సుజిత్‌కు లగ్జరీ కారు ని బహుమతిగా ఇచ్చారు. ప్రముఖ కార్ల కంపెనీ లాండ్ రోవర్‌కి చెందిన రేంజ్ రోవర్ లగ్జరీ కారుని సుజిత్‌కి గిఫ్ట్‌గా ఇచ్చాడు. కాగా ఈ విషయాన్ని సుజిత్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. నేను అందుకున్న బహుమతుల్లో ఇది అత్యుత్తమమైనది. మాటల్లో చెప్పలేనంత ఆనందంగా, కృతజ్ఞతతో నిండిపోయాను. నా అత్యంత ప్రియమైన ఓజీ, కళ్యాణ్ గారి నుండి లభించిన ఈ ప్రేమ, ప్రోత్సాహం నాకు అన్నిటికంటే ముఖ్యం. చిన్ననాటి నుంచి ఆయన అభిమానిగా మొదలై ఈ ప్రత్యేక క్షణం వరకు? ఇది నిజంగా అద్భుతం. జీవితంలో ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటాను'. అంటూ సుజిత్ రాసుకోచ్చాడు.

# శిల్పాశెట్టి బాస్టియన్ రెస్టారెంట్‌పై కేసు

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరులో మరో వివాదంలో చిక్కుకుంది. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. సెయింట్ మార్క్స్ రోడ్‌లో ఉన్న 'బాస్టియన్' రెస్టారెంట్ డిసెంబర్ 11న రాత్రి 1.30 గంటల వరకు కార్యకలాపాలు కొనసాగించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇది పోలీసులు ఇచ్చిన సమయానికంటే ఎక్కువ సేపు నిర్వహించినట్లు సమాచారం. దీంతో కర్ణాటక పోలీస్ చట్టంలోని సెక్షన్ 103 కింద సుమోటో ఫిర్యాదుల ఆధారంగా కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు మేనేజర్‌లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు అయ్యాయి. 'బాస్టియన్'తో పాటు, రెసిడెన్సీ రోడ్‌లో ఉన్న 'సౌర్ బెర్రీ పబ్' పై కూడా కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా పబ్ సిబ్బందితో సహా ఎనిమిది మంది వాంగ్మూలాలను పోలీసులు రికార్డు చేశారు.





# నా పెళ్లిపై అసత్య ప్రచారలెందుకు?

**నటి మెహరిన్ ఘాటు వ్యాఖ్యలు**

తన పెళ్లి వార్తలపై అసత్య కథనాలపై నటి మెహరిన్ తీవ్రంగా స్పందించారు. తన పెళ్లంటూ ఆర్టికల్ రాసిన ఓ మీడియా సంస్థపై నటి మెహరీన్ అసహనం వ్యక్తంచేశారు. గత రెండేళ్లుగా ఇలాంటి వ్యవహారాలపై మౌనంగా ఉన్నా, ఇప్పుడు మాట్లాడక తప్పడం లేదన్నారు. నేను ఎవరినీ వివాహం చేసుకోలేదు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు ప్రపంచానికి చెబుతా.. అంతేగానీ తన పెళ్లి గురించి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. హరియాణాకు చెందిన భవ్యా బిష్ణోయ్‌తో మెహరీన్ నిశ్చితార్థం జరిగినా అనివార్య కారణాల వల్ల పెళ్లి రద్దు అయింది. 2022లో వచ్చిన 'ఎఫ్ 3' తర్వాత ఆమె నటించిన తెలుగు సినిమా 'స్పార్క్'. కోలీవుడ్‌లోనూ ఒక్క సినిమాలోనే (ఇంద్ర) నటించారు. ప్రస్తుతం కన్నడలో ఓ చిత్రం చేస్తున్నారు. కెరీర్‌లో గ్యాప్‌పై ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. గ్యాప్ కావాలని తీసుకోలేదని, 'ఎఫ్ 3' తర్వాత చేసిన 'సుల్తాన్ ఆఫ్ దిల్లీ' వెబ్‌సిరీస్ కోసం ఎక్కువ సమయం కేటాయించానని తెలిపారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM